వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 07 అక్టోబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 100

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



భాజపా కార్యకర్తలపై రేవంత్ సర్కార్ అక్రమ కేసులు

"తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం తెలంగాణ అమరవీరుల కాలనీని అక్కడ నిర్మించాలి.

45 ఎకరాలు ఎక్కడో తేల్చండి

- సమగ్ర సర్వే చేసి వాటిని గుర్తించాలి
- అక్కడ తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మించండి
- వెలికట్టలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు
- మల్లన్నసాగర్ జలాల అక్రమ వినియోగదారులపై చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు



2లో

"ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబరు 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదై ఉంది. తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించాం. రికార్డుల్లో ఉన్నదానికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉంది. సర్వే నంబరు 325 సమీపంలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూముల రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తాం"



దద్దరిల్లిన దిల్లీ

- ఎన్నికల సంఘం కార్యాలయానికి విపక్ష ర్యాలీ ఉద్రిక్తం
- రాహుల్, ప్రియాంక నిర్బంధం.. విడుదల
- జ్ఞానేశ్‌ను కలిసేందుకు ఇండియా కూటమి విఫలయత్నం
- దిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఘర్షణ
- 50 మంది ఎంపీలు సహా 260 మంది పోలీసుల అదుపులోకి
- ఎవరూ అపాయింట్‌మెంట్ కోరలేదన్న ఈసీ



సింగరేణిలో నెహ్రూ హౌసింగ్ కాలనీలు

ఉద్యోగులు, కార్మికుల ఇళ్ల నిర్మాణం కోసం లేఅవుట్లు

ఉన్నత స్థాయి సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, అక్టోబర్ 06 : సింగరేణి కార్మికుల్లో అర్హులైనవారికి 1,250 ఎకరాల్లో జీవో నంబర్ 76 ప్రకారం ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ లో సింగరేణి ప్రాంత మంత్రులు శ్రీధర్‌బాబు, గడ్డం వివేక్, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్‌రావు, మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోత్ రాందాస్‌నాయక్, వెంకటేశ్వర్లు, కూనంనేని -మిగతా 2 లో..

చిన్న, మధ్య తరహా పరిశ్రమల వృద్ధికి రూ.10 వేల కోట్లతో నిధి

టైర్-2, టైర్-3 నగరాల్లోని క్లస్టర్లకే ప్రాధాన్యం

రవాణా, లాజిస్టిక్స్ సమన్వయానికి 'ఐటీఎల్‌పీ' ఎస్పీవీ ఏర్పాటు

పదేళ్ల దార్శనికతతో నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ మాస్టర్ ప్లాన్

మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయాలు

మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 06 : దేశంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎంఈ) వృద్ధికి మరింత ఊతమిచ్చేలా కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్ఎంఈల్లో ప్రత్యక్ష ఈక్విటీ పెట్టుబడుల కోసం రూ.10 వేల కోట్లతో ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్(ఎస్‌జీఎఫ్) ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో సమగ్ర ప్రణాళిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పర్యవేక్షణ కోసం -మిగతా 2 లో..






అమరులు కోరుకున్న సమాజాన్ని నిర్మించాలి.

- సబ్బండ వర్ణాలకు అధికారంలో వాటా దక్కాలి.. అప్పుడే అమరుల త్యాగాలకు ఫలితం దక్కుతుంది.
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత.

ఆనాడు భూస్వాములు, దొరలపై పోరాడితే.. ఇప్పుడు అధికారం అడ్డం పెట్టుకొని దోచుకుంటున్న వాళ్లపై పోరాటం చేస్తున్నామన్నారు. దోపిడీ విధానం మారిందే తప్ప వారిలో ఆ స్వభావం మారలేదని.. అది మారాలంటే నిరంతరం పోరాటం చేయాలన్నారు.



వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవిత కవిత కి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించిన వేద పండితులు.. అనంతరం వేద ఆశీర్వచనం అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన అర్చకులు, ఆలయ అధికారులు



ఇంటిరమ్మ టవర్స్ త్వరగా నిర్మిస్తే గుత్తేదార్లకు ప్రోత్సాహకాలు

గాజులరామారం టవర్స్ శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి

ఏడాదిలోపే లబ్ధిదారులకు ఇళ్లు

"సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు క్యూర్ పరిధిలోని 23 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి ఒక్క అల్పాదాయ కుటుంబానికి ఇల్లు వచ్చే వరకూ నిరంతరం టవర్స్ నిర్మిస్తాం. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు చేసుకోగా.. 5,218 మంది అర్హులుగా తేలారు. తొలివిడతగా లాటరీ ద్వారా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేశాం. ప్రస్తుతం గాజులరామారంలోని సైట్‌లో 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది.



2లో

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమంలో భాగంగా మునగాల మండలంలో అత్యాధునిక సదుపాయాలతో వంటశాలను ఏర్పాటు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజా సంక్షేమం, విద్య, అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గతంలో దొరల పాలనలో దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని అయన అన్నారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేయకండి రాహుల్!

'తెలంగాణలో ముఖ్యమంత్రి కుటుంబ అవినీతిని ఆధారాలతో ప్రశ్నించినందుకే భారాస నేత మన్నె క్రిశాంక్‌ను అరెస్టు చేశారు. మీరేమో దిల్లీలో రాజ్యాంగ పరిరక్షణ గురించి ఉపన్యాసాలు చేస్తుంటారు. మీరు ఎవరిపైనైనా నిరాధార ఆరోపణలు చేయొచ్చు కానీ..మా నాయకుడు ఆధారాలతో ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తారా? ఇకనైనా తెలంగాణలో మీ పార్టీ ముఖ్యమంత్రి అప్రజాస్వామిక పాలనను నియంత్రణలో పెట్టండి'



హైదరాబాద్: 'రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతుంటే..మీరు దేశమంతటా రాజ్యాంగ పరిరక్షణపై ప్రచారం చేస్తూ..ఆ రాజ్యాంగాన్ని అపహాస్యం చేయకండి' అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు మంగళవారం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. అని కేటీఆర్ పోస్ట్‌లో పేర్కొన్నారు.కానిస్టేబుల్ వైద్య ఖర్చుల్ని నేనే భరిస్తా: కేటీఆర్ నిర్వహణలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై..సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెదక్ టౌన్ కానిస్టేబుల్ దావసోత్ శంకర్ వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని తానే భరిస్తానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.



చిన్న, మధ్య తరహా పరిశ్రమల వృద్ధికి
రూ.10 వేల కోట్లతో నిధి

(మొదటిపేజీ తరువాయి)

ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ అథారిటీ(ఐటీఎల్ఏ) పేరిట ప్రత్యేక సంస్థ (ఎస్పీవీ) ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. తయారీ, సేవా, సాంకేతిక, ఆవిష్కరణల రంగాల్లోని చిన్న, మధ్య తరహా పరిశ్రమల వృద్ధికి మూలధనాన్ని(గ్రోత్ క్యాపిటల్) సమకూర్చడమే లక్ష్యంగా ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్‌ను తీసుకొచ్చారు. 2026--27 కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటన మేరకు ఈ నిధికి రూపకల్పన చేశారు. వివిధ రవాణా మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య ఉన్న సమన్వయ లోపాన్ని నివారించి, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు అపెక్స్ సంస్థగా 'ఐటీఎల్ఏ'ను ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ తరహాలో ఏర్పాటు చేయబోతున్నారు. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, షిప్పింగ్, పౌర విమానయానం, జలమార్గాలు, కోస్టల్ షిప్పింగ్, పట్టణ రవాణాను కలుపుతూ పదేళ్ల భవిష్యత్ ప్రణాళికతో సమగ్ర 'నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ మాస్టర్ ప్లాన్'ను ఐటీఎల్ఏ సంస్థ తయారు చేస్తుంది. ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర మంత్రివర్గం అభినందనలు తెలియజేసింది. 2001 అక్టోబర్‌లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజా నాయకుడిగా ఆయన అందిస్తున్న సేవలను కొనియాడింది. ఈ మేరకు మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ మంగళవారం కేబినెట్ భేటీలో ఒక ప్రత్యేక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ముఖ్యమంత్రి స్థాయి నుంచి ప్రధాని స్థాయి వరకు మోదీ నాయకత్వ పటిమ ఏమాత్రం చెక్కుచెదరలేదని ఉద్ఘాటించారు.

45 ఎకరాల లెక్క తేల్చండి

(మొదటిపేజీ తరువాయి)

కొలతలు- దస్త్రాల నిర్వహణ శాఖలు నిర్వహించిన విచారణపై హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధీ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి మంగళవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, భూ అక్రమాలపై విచారణకు వేసిన కమిటీ, ధరణి అక్రమాలపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచారణ పురోగతిపై కమిటీ సభ్యులను సీఎం ప్రశ్నించారు. సమీక్షలో పాల్గొన్న అధికారులు సీఎం దృష్టికి క్షేత్రస్థాయి విచారణ వివరాలను వెల్లడించారు. "ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబరు 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదై ఉంది. తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించాం. రికార్డుల్లో ఉన్నదానికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉంది. సర్వే నంబరు 325 సమీపంలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూముల రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తాం" అని అధికారులు అన్నారు. స్పందించిన సీఎం.. ఆ 45 ఎకరాల భూమిని తేల్చేందుకు ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వేకు నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే నంబరు 325లో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 'తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం తెలంగాణ అమరవీరుల కాలనీని అక్కడ నిర్మించాలి. అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో కాలనీని అభివృద్ధి చేయాలి. నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించాలి. వచ్చే జూన్ 2లోగా నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. కొండపాక మండలం వెలికట్ట గ్రామ పరిధిలో ఎసైన్డ్ భూములు, మిషన్ భగీరథ భూములు మినహా మిగిలిన భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తోపాటు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలి. ఎల్‌నినో నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల నీటిని జాగ్రత్తగా వినియోగించాలి. మల్లన్నసాగర్ నీటిని అనధికారికంగా వినియోగించే వారిని గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.



జూన్ 2లోగా అమర వీరుల కాలనీ

ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదైందని, కానీ తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించామని సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు వివరించారు. రికార్డులో ఉన్న భూమికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆ 45 ఎకరాల భూమిని తేల్చేందుకు ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వేకు నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సర్వే నంబర్ 325 సమీపంలోనే కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూముల రికార్డులను సమర్పించాల్సిందిగా నోటీసులు జారీ చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం 'తెలంగాణ అమరవీరుల కాలనీ'ని ఇదే ప్రాంతంలో నిర్మించాలని సీఎం ఆదేశించారు. అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో ఫ్రాంహౌస్ ఎదురుగా కాలనీని అభివృద్ధి చేయాలని సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించాలని, వచ్చే జూన్ 2లోగా తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



సింగరేణిలో నెహ్రూ హౌసింగ్ కాలనీలు

(మొదటిపేజీ తరువాయి)

గంద్ర సత్యనారాయణరావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, గద్దం వినోద్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, సంస్థ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించిన పలు విజ్ఞప్తులను సానుకూలంగా విని తక్షణ చర్యలకు ఆదేశాలిచ్చారు. ఆక్రమణలో ఉన్న నివాసితుల ప్రాథమిక జాబితా తయారీ ప్రక్రియను నెలలోపు పూర్తిచేయాలని భట్టి ఆదేశించారు. ఇంతవరకు మైనింగ్ చేయని ప్రదేశాలను గుర్తించి ఉద్యోగులు, కార్మికుల ఇళ్ల నిర్మాణం కోసం లేఅవుట్ చేసి నెహ్రూ హౌసింగ్ కాలనీ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 300 వరకు డిపెండెంట్ ఉద్యోగుల ఆర్డర్లను రాబోయే 15 రోజుల్లో పూర్తిచేసి అభ్యర్థులకు అందజేయాలని ఆదేశించారు. డిపెండెంట్ ఉద్యోగుల పేర్ల మార్పులకు సంబంధించిన సమస్యలపై అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి, అధికారుల కమిటీ ఇచ్చిన సిఫార్సులు ఆధారంగా తగిన నిర్ణయం తీసుకోవాలని భట్టి సూచించారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వరకు ప్రయాణించాల్సిన అవసరం లేకుండా, అన్ని ఏరియా ఆసుపత్రుల్లో ప్రతి నెలా నిర్ణీత తేదీన బోర్డు మీటింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

అమరులు కోరుకున్న సమాజాన్ని నిర్మించాలి.

చందుర్తి/వేములవాడ :



అమరులు కోరుకున్న సమాజాన్ని నిర్మించడమే వారికి మనమిచ్చే సరైన నివాళి అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. చందుర్తి మండలం సనుగులలో మంగళవారం నిర్వహించిన అమరుల యాది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సబ్బండ వర్గాలు, కులాలకు అధికారంలో భాగస్వామ్యం దక్కినప్పుడే అమరుల త్యాగాలకు ఫలితం ఉంటుందన్నారు. సమాజం కోసం ఓ వ్యక్తి తన ప్రాణాలు లెక్క చేయకుండా పోరాటం చేస్తుంటే ఆ కుటుంబ సభ్యుల పరిస్థితి ఎలా ఉంటుందో తనకు తెలుసన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ నిమ్స్ లో 11 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు కుటుంబ సభ్యులుగా ఎంత నరకయాతన అనుభవించామో తనకు మాత్రమే తెలుసన్నారు. కేసీఆర్ తో ఇప్పుడు రాజకీయంగా విబేదించినా, దారులు వేరైనా సమాజం కోసం ఆయన చేసిన త్యాగాన్ని మాత్రం మర్చిపోవద్దన్నారు. అదే విధంగా తెలంగాణ కోసం అమరులైన వారిని, మంచి సమాజం కోసం అప్పట్లో ఈ ప్రాంతంలో అసువులు బాసిన నక్సల్స్ ను గుర్తు చేసుకోవాల్సిన అవసరముందన్నారు. వారు ఆకాంక్షించిన సమాజాన్ని నిర్మించాల్సి ఉందని చెప్పారు. అమరుల త్యాగాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఆ ఫలాలు నిజంగా అందరికీ దక్కాయా అన్నది సమీక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. తెలంగాణ వచ్చి 13 ఏళ్లు గడిచినప్పటికీ ఇప్పటికీ పేదవాళ్లు మెరుగైన విద్య, వైద్యం కోసం పోరాడుతునే ఉన్నారని.. ఇదేనా మనం కోరుకున్న తెలంగాణ అని ప్రశ్నించారు. ఆనాడు భూస్వాములు, దొరలపై పోరాడితే.. ఇప్పుడు అధికారం అడ్డం పెట్టుకొని దోచుకుంటున్న వాళ్లపై పోరాటం చేస్తున్నామన్నారు. దోపిడీ విధానం మారిందే తప్ప వారిలో ఆ స్వభావం మారలేదని.. అది మారాలంటే నిరంతరం పోరాటం చేయాలన్నారు. యువత, మహిళలు రాజకీయాల్లోకి వస్తేనే పరిస్థితి మారుతుందన్నారు.

నేడు దిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టుపై ఖండన

హైదరాబాద్: ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటంతో కేంద్ర ప్రభుత్వం వణికిపోతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అస్తవ్యస్తంగా మారిన 'సర్' రద్దు, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసేవరకు కాంగ్రెస్ పార్టీ విశ్రమించబోదని స్పష్టంచేశారు. దేశ భవిష్యత్తును రక్షించేందుకు రాహుల్ చేస్తున్న పోరాటంలో ప్రజలు, యువత స్వచ్ఛందంగా భాగస్వాములవుతున్నారనే విషయాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. దిల్లీలో కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను పోలీసులు అరెస్టు చేయడం.. తదనంతర పరిణామాల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఉదయం దిల్లీకి పయనమవుతున్నట్లు తెలిసింది. తదుపరి కార్యాచరణలో భాగంగా ఆయన పార్టీ అగ్రనేతలతో సమావేశమవుతారని సమాచారం.

బీజేపీ కార్యకర్తలపై రేవంత్ సర్కార్ అక్రమ కేసులు

(మొదటిపేజీ తరువాయి)



భయంతో ఆ పార్టీలు వణికిపోతున్నాయని విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'అసదుద్దీన్ ఒవైసీ ఫోన్ చేసి చెప్పగానే కాంగ్రెస్ సర్కారు భాజపా కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తోంది. బాధ్యతాయుతమైన రాజకీయ పార్టీగా ఓట్లను సరిచూడటానికి ఫారాలు ఇచ్చే హక్కు మాకుంది. చట్టబద్ధ ప్రక్రియను అడ్డుకుంటూ మా కార్యకర్త లపై కేసులు బనాయిస్తే మేం చూస్తూ ఊరుకోం. కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలనే లక్ష్యంతో రాజ్యాంగ సంస్థలపై కుట్రలకు పాల్పడుతోంది. 'సర్' ప్రక్రియపై ప్రజలు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దు. రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు తదితరుల అక్రమ ఓట్లను మాత్రమే తొలగిస్తారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల విష ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలి' అని పిలుపునిచ్చారు.

ఢిల్లీలో విపక్షాల ఆందోళన ఉద్ధృతం

(మొదటిపేజీ తరువాయి)

సర్కార్‌కు లబ్ధిచేకూరుస్తున్న జ్ఞానేశ్ ఇకనైనా గద్దె దిగాలంటూ నేతలు చేసిన నినాదాలతో దేశ రాజధాని హోరెత్తింది. భారీ సంఖ్యలో విపక్షపార్టీల కార్యకర్తలు సైతం తోడవడంతో అత్యంత సున్నితమైన పార్లమెంట్ పరిసరాలు ఒక్కసారిగా ఉద్రిక్తమయ ఉద్యమవేదికగా మారిపోయింది. పలువురు ముఖ్య నేతలు అరెస్ట్‌లు, తర్వాత విడుదలతో విపక్షాల ర్యాలీ ఆద్యంతం ఉద్రిక్తంగా సాగింది. నూతన ఓటర్లు సమర్పించాల్సిన ఫారమ్6కు అనుబంధంగా ఈసీ తీసుకొచ్చిన డిక్లరేషన్‌కు తాము ఎలాంటి అనుమతి ఇవ్వలేదు అని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసిన మరుసటి రోజే 'ఇండియా' కూటమి పార్టీలు ఢిల్లీ వేదికగా ఉద్యమాన్ని ఉధృతంచేయడం గమనార్హం. మంగళవారం ఉదయం 10.30 గంటలకు పార్లమెంట్ ప్రధాన భవనం మకర ద్వారం వద్ద కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, శివసేన, సీపీఐ, సీపీఎం తదితర విపక్ష 'ఇండియా' కూటమి పార్టీల లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఒక్కచోటకు చేరి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం 'నిర్వాచన్ సదన్'కు ర్యాలీగా బయల్దేరారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డిరెక్ ఒబ్రియాన్, సాగరికా ఘోష్, సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్ ఇలా దాదాపు 300 మంది ఎంపీలు ర్యాలీగా బయల్దేరారు. ఆర్ఎస్ఎస్ ఆహ్వర్యంలో ఉన్న జ్ఞానేశ్ కటౌట్‌లను ప్రదర్శిస్తూ 'ఓటు దొంగలు గద్దె దిగాలి', 'ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడం ఆపండి' అంటూ ఈసీ, కేంద్రప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. కూటమిలోలేని బిజూ జనతాదళ్ పార్టీ ఎంపీలు సైతం ర్యాలీలో పాల్గొనడం విశేషం. నేతలు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్తుండగా పావు కిలోమీటర్ ముందుకెళ్తే ఎలక్షన్ కమిషన్ హెడ్‌ఆఫీస్ వస్తుందనగా నేతలు నీతి ఆయోగ్ కార్యాలయం వద్దకు రాగానే బారికేడ్లు అడ్డంగాపెట్టి వారిని పోలీసులు అడ్డగించారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. పలువురు నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బారికేడ్లను నెట్టేసి ముందుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు కొందరు నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో రాహుల్ బారికేడ్‌ను ఎక్కేశారు. త్రివర్ణ పతాకం చేతబూని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేశారు. తోటి ఎంపీలు సైతం ముక్తకంఠంతో నినదించడంతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. తర్వాత నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ర్యాలీని కొనసాగనివ్వాలని డిమాండ్‌చేశారు. "జ్ఞానేశ్ జీ ఇప్పటికే ఎన్నికల వ్యవస్థను నాశనంచేశారు. చేసింది చాలు. ఇకనైనా రాజీనామా చేయండి" అని



ఇదే సమయంలో రాహుల్ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌పెట్టారు. నేతలంతా బైఠాయించడంతో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పోలీసులు వెంటనే ఎస్పీ చీఫ్ అఖిలేశ్, ఓబ్రియాన్, అభిషేక్ బెనర్జీ, సాగరికా ఘోష్, మహువా మొయిత్రా, కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణి, సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్ సహా పలువురు ఎంపీలను నిర్బంధించి బస్సుల్లోకి ఎక్కించారు. అయితే బస్సులు కొంతదూరం కదిలినా చుట్టూతా కార్యకర్తల నుంచి తీవ్రస్థాయిలో ప్రతిఘటన ఎదురవడంతో నేతలను విడిచిపెట్టారు. ఇదే సమయంలో ప్రియాంకాగాంధీ ఎలాగోలా బస్సు నుంచి బయటపడి తిరిగి ధర్నాలో కూర్చున్నారు. చెట్టు కింద దాదాపు తొమ్మిది గంటలపాటు కొనసాగిన ధర్నాను రాత్రి వేళ పోలీసులు హఠాత్తుగా భగ్నంచేశారు. ఢిల్లీ పోలీసులు ఒక్కసారిగా పెద్దసంఖ్యలో చుట్టుముట్టి కీలక నేతలందర్నీ లాక్కెళ్లి పోలీస్ వ్యాన్లు, బస్సుల్లోకి ఎక్కించారు. రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా, కె.సురేశ్, అమరీందర్ సింగ్ రాజా వారింగ్, చరణ్‌జీత్‌సింగ్ ఛన్నీ, దీపేందర్ హూడా, ప్రణీతి షిండే, వర్షా గైక్వాడ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ, మనీశ్ ఛాత్రా తదితర నేతలందరిన్నీ నిర్బంధంలోకి తీసుకున్నారు. దీంతో అక్కడే ఉన్న విపక్ష పార్టీల మద్దతుదారుల నుంచి ప్రతిఘటన ఎదురైంది. 50 మంది ఎంపీలుసహా మొత్తంగా 250 మందిని అరెస్ట్‌చేశారు. రాహుల్‌ను కింగ్స్‌వే క్యాంప్ న్యూ పోలీస్‌లైన్స్ స్టేషన్‌కు తరలించారు. ఇతర నేతలను వేర్వేరు వాహనాల్లో అక్కడి నుంచి వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. విడుదలైన ప్రియాంక తర్వాత రాహుల్‌ను నిర్బంధించిన పోలీస్‌స్టేషన్‌కు వచ్చి గేటు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. 2 గంటల నిర్బంధం తర్వాత రాహుల్‌సహా నేతలందర్నీ విడిచిపెట్టారు. నేతల అరెస్ట్‌పై విపక్ష పార్టీలు అభ్యంతరం వ్యక్తంచేశాయి. అయితే ధర్నా నుంచి డీఎంకే, ఆప్ పార్టీలు దూరంగా ఉండిపోయాయి. అపాయింట్ కోసం లేఖ రాశాకే, సీఈసీని కలిసేందుకే ర్యాలీగా వెళ్లామని ఎంపీలు చెబుతుండగా ముందస్తు అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రందాకా ఎలాంటి అభ్యర్థన రాలేదని ఈసీ వర్గాలు స్పష్టంచేశాయి. పార్లమెంట్ అనుబంధ భవనంలో 240 మంది ఎంపీలు తమతో భేటీకి సిద్ధంగా ఉన్నట్లు పోలీసుల నుంచి సమాచారం అందిందని, ఇలాంటి భేటీకి ఈసీ నిబంధనలను ఒప్పుకోవని ఈసీ పేర్కొంది. ముందస్తు అనుమతితో ఈసీ కార్యాలయంలోనే రాజకీయపార్టీల ప్రతినిధులతో ఎలక్షన్ కమిషనర్లు భేటీ అయ్యేందుకే నిబంధనలు అనుమతిస్తాయని ఈసీ ఆ ప్రకటనలో పేర్కొంది. ధర్నాను బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా కొత్త 'వీధి నాటకం'గా అభివర్ణించారు. ఎంపీలందరినీ పోలీసులు నిర్బంధించే అవకాశం ఉండటంతో రాహుల్, ప్రియాంక, దీపేందర్ హూడా తదితర ఎంపీలు మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో వెంటనే ఎదురుగా ఉన్న ఆకాశవాణి(ఆలిండియా రేడియో కార్యాలయం) ప్రాంగణంలోకి పరుగెత్తారు. మూడో నంబర్ గేటు వద్ద ఉన్న రిసెప్షన్ ఏరియా నుంచి సమీపంలో ఉన్న ఎలక్షన్ కమిషన్ భవనంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ అక్కడే ఉన్న పోలీసులు వాళ్లను అడ్డుకున్నారు. అయినాసరే రాహుల్, ప్రియాంక, తదితరులు లోపలికి చొరబడ్డారు.



ఏడాదిలోపే లబ్ధిదారులకు ఇళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. దీంతోపాటు నియోజకవర్గంలో ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి అక్కడ కూడా పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు చేపడతాం. ఇప్పుడు ఇల్లు రాలేదని ఎవరూ బాధపడొద్దు. విడతలవారీగా ఇస్తూ వెళ్తాం లబ్ధిదారులు వారానికోసారి వచ్చి నిర్మాణ నాణ్యతను పరిశీలించుకోవచ్చు. నాణ్యత లేకపోతే ఫిర్యాదులూ చేయొచ్చు" అని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతుండగా మళ్లీ వచ్చే ఎన్నికల వరకు నిర్మాణాలు పొడిగిస్తూ పోతారని పలువురు అంటున్నట్లు ఓ మహిళ వేదికపై చెప్పగా పొంగులేటి జోక్యం చేసుకొని 'ఏడాది తిరగకముందే ఇక్కడే ప్లాట్ తాళం అందిస్తా. ఆ బాధ్యత నాది' అని భరోసా ఇచ్చారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కేవలం ఇళ్లు నిర్మించడమే కాదు.. రోడ్లు, డ్రైనేజీ, ఇతర వనరులు అన్ని సమకూర్చేలా మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, కలెక్టర్ మను చౌదరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆన్‌లైన్ పద్ధతిలో లబ్ధిదారులకు మంత్రి ప్లాట్ నంబర్లను కేటాయించారు. తొలివిడత వాయిదా రూ.లక్ష చెల్లించిన పలువురికి ఎన్ఓసీలు అందజేశారు.

మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో అక్రమాలు.

ప్రతి నెల లక్షల రూపాయల స్కాం.

నిందితులపై చర్యలు తీసుకోవాలి.

మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ మోటూరీ శ్రీకాంత్.

వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:



మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, ప్రతి నెల లక్షల రూపాయల స్కాం చేస్తున్న నిందితులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ మోటూరీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో పని చేసే పారిశుధ్య కార్మికులకు చెల్లించే వేతనాలు అవకతవకలపై బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరీ శ్రీకాంత్ మాట్లాడుతూ, పట్టణములో నూతన పాలక వర్గం ఏర్పాటు అయిన నాటి నుండి అభివృద్ధి మాట పక్కన పెడితే, కనీసం వార్డుల్లో పారిశుధ్య సమస్య తీర్చాలేని పరిస్థితి నెలకొందని అన్నారు. గత 8నెలలుగా అన్ని పార్టీల కౌన్సిలర్ లు సర్వ సభ్య సమావేశాలలో విన్నవించుకున్న ఎలాంటి పురోగతి లేదని, గత వారంలో ఉదయం హాజరు సమయంలో బీజేపీ కౌన్సిలర్ల బృందం ఉదయం వెళ్లగా అక్కడ పని చేసే సిబ్బందికి, హాజరు పట్టికలో వేసిన హాజరుకి సంబంధం లేదని అన్నారు. జీతాల చెల్లింపులో కూడా అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించే 35 గ్రూపులకు చెల్లించిన వేతనాల విషయంలో అనుమానంతో మంగళవారం ఉదయం కార్మికులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. మున్సిపల్ నుండి గ్రూపులకు చెల్లించిన వేతనానికి కార్మికులకు చెల్లించిన వేతనానికి చాలా తేడా ఉన్నదని అన్నారు. వేతనాలు చెల్లించే గ్రూపులో లేని వారికి చెక్ పవర్ ఉండటం, చెక్ పవర్ ఉన్న వారు చేతి వాటం
చూపడం, వేతనాలు
చెల్లించేటప్పుడు కోతలు విధించడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పూర్తి స్థాయి శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల ఇంచార్జీల కారణంగా దబ్బులు అవకతవకలు జరుగుతున్నాయని, వాటర్ వర్క్ విభాగం, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది వేతనాల విషయంలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని అన్నారు. అన్నింటి విషయంలో విచారణ చేపట్టాలని కలెక్టర్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉందని ప్రతి నెల లక్షల రూపాయలు దారి మళ్లుతున్నాయని, ప్రజా ధనం దుర్వినియోగం అయితే బీజేపీ చూస్తూ ఊరుకోదని అన్నారు.

రోబ్ వే కొరకు ఖిల్లా రామాలయం పరిశీలన.



- పర్వతమాల పథకం అమలుకు అడుగులు...

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రతిపాదనతో కదిలిన యంత్రాంగం.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:

రాష్ట్రంలోనే చారిత్రక కట్టడమైన ఇందూరు ఖిల్లా రామాలయ అభివృద్ధి కి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అనేకసార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి ఖిల్లా రామాలయ అభివృద్ధికి పర్వతమాల పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రధానంగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 180 కోట్లతో రోబోవే తో పాటు అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొదటి అడుగు వేశాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు మంగళవారం ఖిల్లా రామాలయాన్ని పరిశీలించారు.
దేశంలోనే ప్రముఖ రోబ్ వే కంపెనీ అయిన సీఆర్ఎస్ ప్రతినిధులు ఆలయ పరిసరాలను పూర్తిగా పరిశీలించారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన డీపీఆర్ ను సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. మోనో కేబుల్, బై కేబుల్, జిగ్ జాగ్, ట్రై కేబుల్ ఉంటాయని, ఇక్కడి పరిసరాలకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. ఆర్అండ్ బీ డీఈ మోహన్, రోబ్ వే కంపెనీ ప్రతినిధి తన్మయ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం ఏర్పాట్లు.

మార్కెట్ కమిటీ గిడ్డంగినీ పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్.

అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 06



: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారంను అందించేందుకు ప్రభుత్వ భాగస్వామ్యంతో హరే కృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం నవీపేట మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ గిడ్డంగిని మంగళవారం సాయంత్రం ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో కలిసి పరిశీలించారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు గిడ్డంగి భవనం అన్ని విధాలుగా అనుకూలంగా ఉందని క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించారు. సుమారు 70వేల మంది విద్యార్థిని విద్యార్థులకు దీని ద్వారా అల్పాహారం అందించడం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా.. వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఏకాగ్రత, జ్ఞానాత్మక సామర్థ్యం, తరగతి గది భాగస్వామ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల హాజరు, సమయపాలన, విద్యా పనితీరు మెరుగుపడేందుకు
ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఆర్డీఓ సాయన్న, ట్రాన్స్కో ఎస్.ఈ రాజేశ్వర్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ రాకేష్, మాజీ ఎమ్మెల్సీ ఆర్మల నర్సారెడ్డి, రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శేఖర్ గౌడ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరగాళ్లకు చెక్



హైదరాబాద్: దక్షిణ భారతదేశంలో సైబర్ నేరగాళ్ల మూలాలను ఛేదించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో 100 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేశారు. గత రెండు వారాలుగా రహస్యంగా సాగిన ఈ ఆపరేషన్‌లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి.సైబర్ మోసాలకు పాల్పడే ముఠాలకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు, నకిలీ కేవైసీ పత్రాలు
సమకూర్చుతున్న ఏజెంట్లను పోలీసులు గుర్తించారు. అమాయకుల నుంచి కేవైసీ పత్రాలు సేకరించి వాటితో బ్యాంకు ఖాతాలు తెరిచి సైబర్ ముఠాలకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి డెబిట్ కార్డులు, పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళలో పట్టుబడిన ప్రధాన నిందితులను ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. నిందితులను విచారించడం ద్వారా దేశవ్యాప్తంగా సాగుతున్న పలు సైబర్ మోసాల వెనుక ఉన్న
ముఠాల సంబంధాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

పరిణామం చెందని "జర్నలిస్టు" బతుకులు..



- సమాజ మార్పు కోసం, నిజాయితీగా పనిచేస్తున్న "కలం వీరుల" కోసం...

(సామాజిక కథనం..)

వేగుచుక్క న్యూస్ :

కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదేమో.. నిత్య నూతనంగా ఎప్పుడూ పరిణామం చెందుతూ ఉంటుంది. మారకుండా ఉండిపోయిన తన జీవితాన్ని ఓసారి తడిమి చూసుకున్నాడు వెంకటేష్. నాలుగు దశాబ్దాలుగా సమాజంలో, మీడియా రంగంలో వస్తున్న మార్పులకు తానే ప్రత్యక్ష సాక్షిగా నిలబడ్డాడు. కరిగిపోయిన తన జీవితంలో కన్నీటి మాయమైన రోజులను తడిమి చూసుకుని, తనలో తానే ఓదార్చుకోవడం తప్ప ఎప్పుడూ ఎవరు భుజం తట్టిన దాఖలాలు లేవని మనసులో అనుకున్నాడు వెంకటేష్.ఆర్థికంగా అట్టడుగున మిగిలిపోయిన సమాజంలో మాత్రం సీనియర్ జర్నలిస్టుగా తెల్లచొక్కా వెనుక ఎన్నో విషాదపు నవ్వులను మోస్తూ జీవితాన్ని ఎప్పుడో కాలం చిలక్కొయ్యకు తగిలించాడు. మార్పు లేకుండా జీవితం చిలక్కొయ్యకు తగిలించిన చొక్కాలా మిగిలిపోతుందని అనుకోలేదు.

"జీవితమంతా చాయ్ బిస్కెట్లతో గడిచిపోయింది".

తాను ఎక్కడ మొదలయ్యాడో ఒక్కసారి గుర్తు చేసుకున్నాడు. తెల్ల పేపర్‌పై వార్తలు రాసి కవర్‌లో ఆర్టీసీ బస్సు ద్వారా వార్తలు పంపిన రోజుల నుంచి, తానే డీటీపీ ఆపరేటర్‌గా వార్తలు పంపిన పరిణామం నుంచి, వాట్సాప్ ద్వారా టైప్ చేస్తూ వార్తలు పంపించే సౌభ్యం దాకా తెలుగు మీడియా రంగంలో వస్తున్న అనేక మార్పులకు అనుగుణంగా తాను మారుతూ, పోటీ ప్రపంచంలో నిలబడ్డాడు. నాలుగు దశాబ్దాల మీడియా పరిణామంతో పాటు వస్తున్న మార్పులకు సజీవ సాక్ష్యంగా ఉన్నాడు వెంకటేష్. మండల కేంద్రంలో విలేకరిగా ప్రారంభమై, ప్రస్తుతం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో జిల్లా కేంద్రంలో పనిచేస్తున్నాడు."జీవితమంతా చాయ్ బిస్కెట్ల కోసమే" కరిగిపోయిందని తనలో తానే నవ్వుకున్నాడు. తాను సంపాదించింది ఏమీ లేకపోయినా పిల్లలకు మంచి చదువు అయితే చెప్పించగలిగాడు. చదువులో చురుకైన వాడైనా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న కొడుకును అడ్డుకోలేకపోయిన వెంకటేష్.. తెలంగాణ వచ్చిన తర్వాత వాని జీవితం ఎందుకో కొలువులేకుండా నిరుద్యోగిగా మిగిలిపోతుందని అనుకోలేదు. వెంకటేష్ కొడుకు కూడా అనుకోలేదు. కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నా, వచ్చిన తెలంగాణలో కొడుకు కొలువు తెచ్చుకోలేకపోయాడు. కొంతలో కొంత నయం.. అమ్మాయి మాత్రం సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించింది. కిందా మీదా పడి రూ.20 లక్షలకు పైగా అప్పులు చేసి అమ్మాయి పెళ్లి అయితే చేశాడు వెంకటేష్.
సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉన్నా, కనీసం ఉండడానికి సొంతంగా ఇల్లు కూడా లేకపోవడం.. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి ఇంటి అద్దెలు చెల్లించలేక అనుభవించిన జీవితం తాలూకు కష్టాలన్నీ ఒక్కొక్కటిగా వెంకటేష్ కండ్ల ముందు కదలాడాయి. నిబద్ధతతో పనిచేసిన తనలాంటి ఎంతోమంది జర్నలిస్టులు పెద్ద పెద్ద పేపర్లలో పనిచేసినా నిలదొక్కుకోలేక, చివరకు డిజిటల్ మీడియా ప్లాట్‌ఫామ్‌పై మిగిలిపోవడం, కొందరు కేవలం రాజకీయాలకు పరిమితమై పార్టీ కార్యకర్తలుగా మిగిలిపోవడం చూశాడు వెంకటేష్. సమస్యల్లో చిక్కుకుని పరిస్థితులకు ఎదురీదలేక, అనారోగ్యంతోనో, ఆత్మహత్యలతోనో తనువు చాలించిన విషాదాలు ఎన్నో
కథనాలతో బాధితులకు అండగా నిలిచినా... నిజాయితీ గల జర్నలిస్టులకు ఓదార్పు కరువు.
వెంకటేష్‌ను గత తాలూకు గాయాలు తరుముతుంటే వెంకటేష్‌కు దుఃఖం తన్నుకొస్తుంది.
సమాజంలో నెలకొన్న పరిస్థితుల్లో ఎంతోమంది పీడితుల పక్షాన మానవీయ కోణంలో అనేక కథనాలు రాసి, వారికి సమాజం నుంచో, ప్రభుత్వాల నుంచో ఎంతో కొంత ఆసరా కలిగించిన కొన్ని జ్ఞాపకాలు మనసుకు సంతోషాన్ని అందించాయి. కానీ తనలాంటి జర్నలిస్టుల బాధలకు ఎక్కడ కనీసం ఓదార్పు కూడా లేని పరిస్థితులను చూసి తనలో తానే నవ్వుకున్నాడు వెంకటేష్.కనీస వృత్తి భద్రత కూడా లేని రంగం అంటే కేవలం మీడియా రంగమే. ప్రింట్ మీడియానో, ఏ రంగమైనా ఎంతోమంది కనీస జీతభత్యాలు కూడా లేకుండా, ఉల్టా పత్రిక యాజమాన్యాల "టార్గెట్ల" పేరుతో కలెక్షన్ ఏజెంట్లుగా మారిన తోటి సహచరులు గుర్తొచ్చి మనసులోనే నొచ్చుకున్నాడు వెంకటేష్. పొద్దున వార్త సేకరించి సాయంత్రం డెస్క్‌కు పంపేసరికి తన ఉద్యోగం ఉంటుందో, ఊడుతుందో తెలియక కొంతమంది సహచర జర్నలిస్టుల్లో ఆవేదనను దగ్గరుండి చూశాడు వెంకటేష్.
అప్పటికి జర్నలిస్టుల సమస్యలపై పనిచేసేందుకు అనేక యూనియన్లు ఉండేవి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మీడియా రంగంలో వచ్చిన పెద్ద మార్పు ఏంటంటే.. ఏకంగా రాజకీయ పార్టీల కార్యకర్తల స్థాయికి జారిపోవడం, అనుబంధ సంఘాలు ఏర్పాటు చేసుకునే స్థాయికి దిగజారిపోయిన పరిస్థితులు. అవి జర్నలిస్టుల సమస్యలను ఎట్లా పరిష్కారం చేస్తాయో అర్థం కాక, అనేక ప్రశ్నలను తనలో తానే వేసుకున్నాడు వెంకటేష్.
నాలుగో స్తంభం... రాజకీయ పార్టీల గుప్పిట్లో..
సమాజానికి నాలుగో స్తంభమైన "మీడియా"ను రాజకీయ పార్టీల వాకిట్లో కట్టేసిన పరిస్థితులను చూసి కొంచెం బాధపడ్డాడు వెంకటేష్. తాను కూడా జర్నలిస్టుల యూనియన్లలో నామమాత్రంగా మాత్రమే ఉన్నందుకు బాధా పడాల, లేక సంతోషమా పడాల.. అయినా మొక్కుబడిగా ఎందుకు కొనసాగుతున్నాడో అర్థం కాలేదు వెంకటేష్‌కు.ఎవరి స్వార్థం కోసం వాళ్లే యూనియన్లలో ఆధిపత్యం కోసం పాకులాడుతూ, చిట్టచివరకు స్వార్థ రాజకీయాలకు తలవంచుతున్న ఎంతోమంది జర్నలిస్టులుగా చలామణి అవుతున్న వాళ్లను చూశాడు వెంకటేష్. ఇట్లా ఆలోచిస్తూ పోతే వెంకటేష్ మెదడు అంతా మొద్దుబారినట్లు అయ్యింది. ఈనెల ఇంటి అద్దె కట్టేందుకు అప్పు ఎక్కడ చేయాలో అనుకుంటూ మనసులో ఆలోచిస్తూ ఇంట్లోంచి బయటకు వచ్చాడు వెంకటేష్..



(పేర్లు కల్పితం.. పరిస్థితులు యథార్థం)

అల్లే రమేష్, , సిరిసిల్ల.

వాగ్దానం..



రాలుతున్న ఆకుల్లో... రేపటి ఆశల కొత్త
చిగురుల్ని వాగ్దానం చేసింది.
దుఃఖం కమ్మిన కండ్లల్లో తడి... రేపటి కలల్ని
హామీ ఇచ్చింది.
మిత్రుడా.. ఎప్పుడూ ఆకురాలు కాలాలే ఉండవు.
చెట్టు మొదళ్లలో మోడువారిన కన్నీటి పారలనే
చూస్తున్నావ్..!
కాలం హామీ ఇచ్చిన
రేపటి వాగ్దానాన్ని చూస్తున్నా..

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...



మెట్ల మీద సెకండ్ లేడీ

తడబాటు..యూఎస్ సెక్యూరిటీపై

ఇచ్చిపడేసే నెటిజన్ల నెగెటివిటీ!

వెబ్ డెస్క్, అక్టోబర్ 6

:అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ మేరీల్యాండ్‌లోని జాయింట్ బేస్ ఆండ్రూస్ వద్ద హెలికాప్టర్ మెట్లు దిగుతూ తృటిలో పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు.. తొమ్మిది వారాల చిన్నారి అలెక్‌ను బేబీ క్యారియర్‌లో ఎత్తుకుని బ్యాగ్ మోస్తూ వస్తుండగా ఒక మెట్టు తడబడి బ్యాలెన్స్ తప్పారు. సమయస్ఫూర్తితో సైడ్ రైలింగ్‌ను పట్టుకుని పడకుండా ఆపుకోవడంతో పాటు, తన బిడ్డ వీపుపై చేయి వేసి లవ్ అండ్ కేర్‌తో ధైర్యపరిచారు. అయితే ఉషా వాన్స్ పడిపోయే క్షణంలో పక్కనే ఉన్న మిలిటరీ అండ్ సెక్యూరిటీ సిబ్బంది కనీసం చేయి కూడా చాచకుండా చూస్తూ నిలబడటంపై సోషల్ మీడియాలో మైండ్ బ్లాక్ అయ్యేలా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రోటోకాల్ ఏదైనా సరే, బిడ్డతో ఉన్న తల్లికి హెల్ప్ చేయకపోవడం ఏంటని పబ్లిక్ తీవ్రంగా ట్రోల్ చేస్తూ గదర్ లేపుతున్నారు!



కౌశిక్ రెడ్డి కేసు.. కమిటీ మీటింగ్ పోస్ట్‌పోన్..!

13న అసలు సీన్

హైదరాబాద్, అక్టోబర్ 6 :

తెలంగాణ అసెంబ్లీలో పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారంపై ఎథిక్స్ కమిటీ సీన్ మరోసారి వాయిదా పడింది. ఈ నెల 8న జరగాల్సిన మీటింగ్‌ను అనివార్య కారణాలతో 13కి పోస్ట్‌పోన్ చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదును కమిటీ ఇప్పటికే పలు దఫాలు విచారించింది. తన వివరణకు 6 వారాల టైమ్, అసెంబ్లీ పూర్తి వీడియో ఫుటేజీ ఇవ్వాలని కౌశిక్ కోరగా.. కమిటీ అభ్యంతరం తెలిపింది. ఇప్పుడు 13న ఏం డిసైడ్ చేస్తారోనని పొలిటికల్ సర్కిల్స్‌లో గరం గరం చర్చ నడుస్తోంది.



67 డేస్ జైలు.. ఫైనల్లీ బెయిల్!

ఉదయ్ కృష్ణారెడ్డికి రిలీఫ్

హైదరాబాద్, అక్టోబర్ 6:

లైంగిక వేధింపుల అలిగేషన్ కేసులో అరెస్టయిన ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డికి కోర్టు నుంచి రిలీఫ్ లభించింది..సుమారు 67 రోజులుగా చర్లపల్లి జైల్లో ఉన్న ఆయనకు హైదరాబాద్ ఉప్పరపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సహచర మహిళా ఐపీఎస్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం ఆయనను అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఉదయ్.. బెయిల్ రావడంతో జైలు నుంచి బయటకు వచ్చారు.

బార్ ఓనర్లకు నో లాస్..

కస్టమర్లకే స్వల్ప బిల్లు!

హైదరాబాద్, అక్టోబర్ 6:



ప్రివిలేజ్ ఫీజుతో బార్ యాజమానులకు టెన్షన్ అక్కర్లేదని ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు క్లారిటీ ఇచ్చారు. కొత్త ఫీజు వల్ల బార్ ఓనర్లకు నష్టం లేదని, కస్టమర్లపై మాత్రమే స్వల్ప భారం పడుతుందని చెప్పారు. ఫీజు రద్దు చేయాలంటూ బార్స్--రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆందోళనపై మంత్రి స్పందించారు. గతంలో మద్యం ధరలు పెంచినా వినియోగం పెద్దగా తగ్గలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మద్యం ఆదాయం రూ.10 వేల కోట్ల నుంచి రూ.36 వేల కోట్లకు పెరిగిందని, ప్రస్తుతం రూ.40 వేల కోట్లకు చేరిందని తెలిపారు. ప్రభుత్వం లా ప్రకారమే జానేకా వెళ్తోందన్నారు.



కేంద్ర కేబినెట్ బూమ్ బూమ్ ధమాకా..

రూ. 10,000 కోట్ల ఫండ్‌తో ఇచ్చిపడేసే ప్లాన్!

వెబ్ డెస్క్, అక్టోబర్ 6:

పీఎం మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ మీటింగ్‌లో కేంద్ర ప్రభుత్వం మైండ్ బ్లాక్ అయ్యే నిర్ణయాలు తీసుకుంది.. చిన్న, మధ్య తరహా పరిశ్రమల గ్రోత్ కోసం ఏకంగా రూ. 10,000 కోట్ల 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్'కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టైర్-2, టైర్-3 సిటీలలోని బిజినెస్‌లలో నేరుగా ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ పెట్టి, క్యాపిటల్ కొరత తీర్చడమే దీని మెయిన్ ప్లాన్. అంతేకాదు, ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ రంగాన్ని నెక్ట్ లెవెల్‌కి తీసుకెళ్లేందుకు 'ఇట్లా' అథారిటీ ఏర్పాటుకు ఓకే చెప్పేసింది. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ఈ కమాల్ వార్త చెప్పగానే, పారిశ్రామిక వేత్తలంతా ఫుల్ ఖుష్ అవుతున్నారు!

క్రిశాంక్ అరెస్ట్.. కేటీఆర్ ఫైర్..

"ఫైళ్లు ఎన్ని పెట్టినా.. ఫైట్ ఆగదు!"

, హైదరాబాద్, అక్టోబర్ 6 :



బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్ట్‌పై కేటీఆర్ ఫుల్ ఫైర్ అయ్యారు. ఎక్స్‌లో రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ, రాజ్యాంగం--డెమోక్రసీపై మాట్లాడుతూనే తెలంగాణలో ప్రతిపక్షంపై కేసులు, అరెస్టులు జరుగుతున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు గుప్పించారు. సీఎం కుటుంబంపై క్రిశాంక్ చేసిన ఆరోపణలను ప్రభుత్వం కేసులతో ఎదుర్కొంటోందని కేటీఆర్ ఆరోపించారు. "కేసులు ఎన్ని పెట్టినా బీఆర్ఎస్ అవినీతి ఆరోపణలను బయటపెడుతూనే ఉంటుంది" అని స్పష్టం చేశారు. కాగా, క్రిశాంక్‌పై నమోదైన కేసుల ఆధారంగానే అరెస్ట్ చేశామని పోలీసులు చెబుతున్నారు



మాజీ మావోయిస్టులారా..

ప్రజల్లోకి రండి.. కవితక్క పిలుపు

వెబ్ డెస్క్, అక్టోబర్ 6 :

వేములవాడ రాజన్న సన్నిధిలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కిర్రాక్ కామెంట్స్ చేశారు. జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవకు తమ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. వారి రాకతో పార్టీ బలోపేతమవుతుందని అన్నారు. రాజన్న ఆలయ పనులను పరిశీలించిన కవిత.. కాంక్రీట్‌కు నో నో, ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మించాలని కోరారు. భక్తులు సమర్పించిన గోవులకు మేత, నీరు లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం అనుసంధానంతో సిరిసిల్ల--వేములవాడ సాగునీటి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.



హార్ముజ్ జలసంధిలో క్షిపణి

బాంబు..మన ఇండియన్ నావికులకు

ఇచ్చిపడేసే గాయం!

వెబ్ డెస్క్, అక్టోబర్ 6:

హార్ముజ్ జలసంధి ఒమన్ తీరం దగ్గర పనామా ఫ్లాగ్ ఉన్న 'ఎంటీ ఆన్ పీస్' అనే వాణిజ్య నౌకపై మంగళవారం ప్రొజెక్టైల్‌తో భయంకరమైన దాడి జరిగింది! నౌకలో 17 మంది భారతీయులతో సహా మొత్తం 19 మంది సిబ్బంది ఉండగా, దాడిలో గాయపడిన 12 మందిలో 11 మంది మన ఇండియన్ నావికులే ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒమన్ అధికారుల హెల్ప్‌తో గాయపడిన వారిని ఖసబ్ హాస్పిటల్‌కి షిఫ్ట్ చేసి ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. ఇరాన్-అమెరికా వార్ పరిస్థితులతో అక్టోబర్ ఫస్ట్ వీక్‌లోనే 7 ట్యాంకర్లపై అటాక్స్ జరిగాయి. అంతర్జాతీయ జలాల్లో సెయిలింగ్ అండ్ ట్రేడింగ్ సేఫ్‌గా సాగాలంటే ఈ వినాశకర దాడులను తక్షణమే నిలిపేయాలని భారత్ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది!



ఎల్‌నినో దెబ్బకి ద్రవ్యోల్బణం మంట..

ఆర్బీఐ పక్కా రేటు పెంపు అటాక్!

వెబ్ డెస్క్, అక్టోబర్ 6

: ఎల్‌నినో అండ్ గ్లోబల్ ఆయిల్ మంటలతో దేశంలో ద్రవ్యోల్బణం భయంకరంగా పెరిగిపోతుంటే, ఆర్బీఐ మైండ్ బ్లాక్ అయ్యే నిర్ణయానికి రెడీ అయ్యింది! దాదాపు 21 సమావేశాల నుంచి వడ్డీ రేట్లను టచ్ చేయని ఆర్బీఐ,రేపు బుధవారం 7న జరగబోయే ఎంపీసీ మీటింగ్‌లో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 5.5 శాతానికి తీసుకెళ్లేందుకు పక్కా స్కెచ్ వేసింది. 2023 ఫిబ్రవరి తర్వాత మళ్లీ ఇదే ఫస్ట్ టైమ్ రేట్లు పెంచడం! క్రూడ్ ఆయిల్ ధరలు, డాలర్ ముందు రూపాయి నలిగిపోవడం వల్ల సవాల్‌గా మారిన ఇన్ఫ్లేషన్‌ను కంట్రోల్ చేయడానికి ఆర్బీఐ 'హాకిష్' వైఖరితో దండయాత్ర చేయబోతోంది. ఈ కమాల్ మోనెటరీ పాలసీ అప్‌డేట్‌తో మార్కెట్ వర్గాలంతా ఫుల్ టెన్షన్ మోడ్‌లో దివానా అవుతున్నారు..

కాంగ్రెస్ డ్రామాపై డీఎంకే గదర్..

రాహుల్ గాంధీ వైఖరిపై ఇచ్చిపడేసే క్వశ్చన్!

వెబ్ డెస్క్, అక్టోబర్ 6:



ఎలక్షన్ కమిషన్ ఆఫీస్ ముందు కాంగ్రెస్, సిజెపి అంగమా చేస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ఆపాలని నిరసనలు చేపడితే, వాళ్ల మాజీ దోస్త్ డీఎంకే మైండ్ బ్లాక్ అయ్యే రేంజ్‌లో టార్గెట్ చేసింది.. తమిళనాడులో ఓటర్ల తొలగింపుపై రాహుల్ గాంధీ స్టాండ్ ఏందో చెప్పాలని, సీఎం విజయ్‌ని చూసి భయపడుతున్నావా అని డీఎంకే నేత శరవణన్ ఎక్స్ లో చెలరేగిపోయాడు. ఫ్రెండ్‌షిప్‌ని తుంగలో తొక్కి టీవీకే పంచన చేరిన కాంగ్రెస్ డ్యూయల్ స్టాండ్స్ చూసి దిల్ ఖరాబ్ అయిందని డీఎంకే పక్కా కౌంటర్ ఇచ్చింది. పొత్తులు వదిలేసి ఫైట్‌కి దిగిన ఈ డ్రామా చూసి పబ్లిక్ అంతా షాక్ అవుతున్నారు!

ఓట్లు కట్ కా ఖేలా..? గోషామహల్‌లో

122 పేర్లపై గరం గరం!

హైదరాబాద్, అక్టోబర్ 6:



గోషామహల్‌లో 122 మంది ముస్లిం ఓటర్ల పేర్లు డిలీట్ చేసేందుకు ప్రీ-ప్రింటెడ్ ఫాం-7లు ఇచ్చారంటూ ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. బూత్ నంబర్ 28లో ఈ దరఖాస్తులు సమర్పించారని, వాటి వెనుక బీజేపీ సానుభూతిపరుడి హస్తం ఉందని ఆయన క్లెయిమ్ చేశారు. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కాలేదు. ఈసీ వెంటనే విచారణ చేసి, తప్పు తేలితే యాక్షన్ తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఫాం-7పై తప్పుడు డిక్లరేషన్లకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఈవో ఇప్పటికే అధికారులను ఆదేశించారు.

మార్కెట్‌కి మస్త్ జోష్..

23కె వైపు నిఫ్టీ దౌడ్!

వెబ్ డెస్క్, అక్టోబర్ 6:

ఆర్‌బీఐ పాలసీపై బిగ్ హోప్ తో దేశీ స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్టర్లు జోరుగా బయ్యింగ్ చేశారు..ఫార్మా, ప్రైవేట్ బ్యాంక్స్, ఆయిల్-గ్యాస్ షేర్లలో దూకుడుతో సెన్సెక్స్ 685 పాయింట్లు జంప్ చేసి 73,067 వద్ద క్లోజ్ అయ్యింది. నిఫ్టీ కూడా 220 పాయింట్లు ఎగబాకి 22,776 దగ్గర సెటిల్ అయింది. 22,800 లెవల్ నిలబడితే 23k దిశగా దౌడ్ అంటున్నారు మార్కెట్ ఎక్స్‌పర్ట్స్. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌లోనూ బయ్యింగ్ జోష్.. కానీ ఐటీ షేర్లలో మాత్రం ప్రాఫిట్ బుకింగ్ కా సీన్.. ముడి చమురు ధరలు తగ్గడం కూడా మార్కెట్‌కు కలిసొచ్చింది.



2036 ఒలింపిక్స్ రేసులో

ఇండియా..ఏడుగురి మధ్య బిగ్ ఫైట్!

వెబ్ డెస్క్,అక్టోబర్ 6:

2036 ఒలంపిక్స్ హోస్టింగ్ కోసం ఇండియా దౌడ్‌లో ఉంది.. ఐవోసీ విడుదల చేసిన రోడ్‌మ్యాప్ ప్రకారం భారత్‌తో పాటు జర్మనీ, హంగేరీ, ఖతార్, కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ కలిపి మొత్తం 7 దేశాలు రేసులో ఉన్నాయి. హోస్టింగ్ కోసం దేశాలు పాటించాల్సిన రూల్స్, గైడ్‌లైన్స్, స్టెప్-బై-స్టెప్ బిడ్డింగ్ ప్రాసెస్‌ను ఐవోసీ ప్రకటించింది. భారత్‌కు ఆతిథ్యం దక్కితే దేశంలో తొలిసారి ఒలింపిక్స్ జరగనున్నాయి. దీంతో ఇండియన్ స్పోర్ట్స్‌కు గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై బిగ్ బూస్ట్ లభించే ఛాన్స్ ఉంది. ఇంటర్నేషనల్ స్టాండర్డ్ స్టేడియాలు, స్పోర్ట్స్ ఇన్‌ఫ్రా అభివృద్ధిపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఇప్పుడు బిడ్‌లో ఎవరి ప్లాన్ ఎలా ఉంటుందోనని స్పోర్ట్స్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ నడుస్తోంది..



కరెంట్ కోతలు.. ఛార్జీల వాతలు

ట్రూ అప్ పేరుతో భారం మోపుతారా?

ట్రూ-అప్ ఛార్జీలు ఉపసంహరించాలి

ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన రూ.5,420 కోట్ల ట్రూ–అప్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దసరా, దీపావళి వేళ ప్రజలపై అదనపు విద్యుత్ భారం మోపడం సరికాదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి 24 గంటల విద్యుత్ సరఫరా చేశామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్వహణ లోపాలు, బొగ్గు నిల్వలు, నీటి వనరుల వినియోగంలో వైఫల్యాల కారణంగానే విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని విమర్శించారు. మరోవైపు ట్రాన్స్‌కో, జెన్‌కోలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఒకవైపు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తుంటే, ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ట్రాన్స్‌కో, జెన్‌కోలను ప్రైవేటుపరం చేసేందుకు యత్నిస్తోందని దుయ్యబట్టారు. తక్షణమే రూ.5,420 కోట్ల ట్రూ–అప్ ఛార్జీల ప్రతిపాదనను ఉపసంహరించుకుని, ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ట్రూ–అప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని హరీశ్‌రావు కోరారు. ప్రతిపాదనను ఉపసంహరించుకోకపోతే కేసీఆర్ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అయితే ట్రూ–అప్ ఛార్జీల వసూళ్లకు సంబంధించి విద్యుత్ నియంత్రణ మండలి తీసుకున్న నిర్ణయం, దాని ఆధారంగా ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలు కీలకంగా మారాయి.

సైబర్ నేరగాళ్లకు చెక్

సైబర్ ముఠాలపై తెలంగాణ పోలీసుల మెరుపుదాడి

మ్యూల్ ఖాతాలు, నకిలీ కేవైసీ పత్రాల దందా గుట్టురట్టు

నాలుగు రాష్ట్రాల్లో భారీ ఆపరేషన్.. 100 మందికి పైగా అరెస్ట్

హైదరాబాద్: దక్షిణ భారతదేశంలో సైబర్ నేరగాళ్ల మూలాలను ఛేదించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో 100 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేశారు. గత రెండు వారాలుగా రహస్యంగా సాగిన ఈ ఆపరేషన్‌లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. సైబర్ మోసాలకు పాల్పడే ముఠాలకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు, నకిలీ కేవైసీ పత్రాలు సమకూర్చుతున్న ఏజెంట్లను పోలీసులు గుర్తించారు. అమాయకుల నుంచి కేవైసీ పత్రాలు సేకరించి వాటితో బ్యాంకు ఖాతాలు తెరిచి సైబర్ ముఠాలకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి డెబిట్ కార్డులు, పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళలో పట్టుబడిన ప్రధాన నిందితులను ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. నిందితులను విచారించడం ద్వారా దేశవ్యాప్తంగా సాగుతున్న పలు సైబర్ మోసాల వెనుక ఉన్న ముఠాల సంబంధాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

తమిళనాడు సీఎం విజయ్‌కు ఆహ్వానం

విజయవాడ ఉత్సవ్ 2.0కు సీఎం విజయ్‌కు ఆహ్వానం

దసరా వేడుకలకు సీఎం విజయ్‌ను ఆహ్వానించిన చిన్ని




విజయవాడ: విజయవాడ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0కు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆహ్వానించారు. ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జీఎం హరీష్ బాలయోగితో కలిసి తమిళనాడు సీఎంను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు.
విజయవాడ దసరా శరన్నవరాత్రి వేడుకలకు హాజరై శ్రీ కనకదుర్గమ్మవారి ఆశీస్సులు పొందడంతో పాటు నగర సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వాన్ని ఆస్వాదించాలని కోరారు. విజయవాడలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ 2.0కు కూడా హాజరుకావాలని ఆహ్వానించారు. తమిళనాడు సీఎం విజయ్ విజయవాడకు వచ్చి దసరా ఉత్సవాల్లో పాల్గొంటే వేడుకలకు మరింత ప్రత్యేకత చేకూరుతుందని ప్రతినిధి బృందం పేర్కొంది. రెండు రాష్ట్రాల మధ్య సాంస్కృతిక అనుబంధానికి ఈ పర్యటన మరింత బలం చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

అభివృద్ధి, సంక్షేమానికి.. “కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత”.

- ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

- నిజాం కాలేజీలో “వన్-డే సింపోజియం ఆన్ తెలంగాణ సోషియో-ఎకనామిక్ అనాలిసిస్” సదస్సు.





వేగుచుక్క న్యూస్,





హైదరాబాద్, నిజాం కాలేజీ: అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. తెలంగాణ సామాజిక-ఆర్థిక పరిస్థితులు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, విద్యారంగంపై చర్చించేందుకు హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో “వన్-డే సింపోజియం ఆన్ తెలంగాణ సోషియో-ఎకనామిక్ అనాలిసిస్” సదస్సు మంగళవారం నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని నిజాం కాలేజీ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిజాం కాలేజీ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా నిజాం కాలేజీ యాజమాన్యం, ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సదస్సును ఉద్దేశించి ప్రారంభ..ఉపన్యాసం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్రానికి మిగులు బడ్జెట్‌తో కూడిన ఆర్థిక పరిస్థితులు అందుబాటులోకి వచ్చినప్పటికీ, నాటి ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేయలేకపోయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఫలాలు అందించే దిశగా చర్యలు చేపడుతోందని తెలిపారు.
ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. తెలంగాణ సామాజిక-ఆర్థిక పరిస్థితులపై విద్యార్థులు అధ్యయనం చేయడం, వాస్తవ పరిస్థితులను విశ్లేషించడం అభినందనీయమని అన్నారు. సమాజం, ఆర్థిక వ్యవస్థ, విద్య, అభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులు లోతైన అవగాహన పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానాన్ని శాస్త్రీయంగా విశ్లేషించే ఇటువంటి సదస్సులు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.
“ఆర్థిక సమస్యల సామాజిక-- ఆర్థిక విశ్లేషణ ప్రాముఖ్యత” అనే అంశంపై ప్రసంగించారు. ఆర్థిక సమస్యలను కేవలం ఆదాయం, ఉత్పత్తి, ఉపాధి, ధరలు, వృద్ధిరేట్లు వంటి గణాంకాల ఆధారంగా మాత్రమే అర్థం చేసుకోవడం పరిపూర్ణం కాదని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక సమస్యల వెనుక ఉన్న సామాజిక వాస్తవాలను, సామాజిక నిర్మాణాన్ని, కులం, లింగం, విద్య, ఆరోగ్యం, పేదరికం, సామాజిక వెనుకబాటుతనం, ప్రాంతీయ అసమానతలు వంటి అంశాలను అర్థం చేసుకున్నప్పుడే ఆర్థిక సమస్యల స్వభావాన్ని సమగ్రంగా అర్థం చేసుకోగలమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాం కాలేజీ ప్రిన్సిపాల్ , ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెడ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎం. ఏ. మాలిక్, ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్,



ఈ నెలలోనే జియో ఐపీఓ.. వస్తూనే టాప్-3 జాబితాలోకి!

దిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ డిజిటల్ సేవల విభాగం జియో ప్లాట్‌ఫామ్స్ (Jio IPO) ఈ నెలలోనే పబ్లిక్ ఇష్యూకు రానుంది. దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా నిలవనుంది. అయితే, ఈ ఇష్యూలో ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ఉండకపోవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ వాటాలను పూర్తిగా లేదా పాక్షికంగా వదులుకునేందుకు ఏ ఒక్క ఇన్వెస్టరూ సుముఖత చూపడం లేదని తెలుస్తోంది. అంటే ఈ ఇష్యూ పూర్తిగా కొత్త షేర్ల జారీ రూపంలోనే జరగనుంది.జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు సంబంధించి ఇటీవల ప్రపంచవ్యాప్తంగా రోడ్‌షోలు నిర్వహించగా.. మెరుగైన స్పందన వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీంతో జియో ఐపీఓ సుమారు రూ.12 లక్షల కోట్ల మార్కెట్ విలువతో లిస్టింగ్‌కు రావొచ్చని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే భారత స్టాక్ మార్కెట్‌లో టాప్-3 కంపెనీల జాబితాలో చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ పరంగా మూడు అతిపెద్ద కంపెనీలుగా ఉన్నాయి.

21 నుంచి ప్రారంభం?

రిలయన్స్ జియో ఐపీఓ ఈ నెల 21-23 మధ్య సబ్‌స్క్రిప్షన్‌కు వచ్చే అవకాశం ఉంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 19న విండో తెరుచుకోనున్నట్లు తెలుస్తోంది. మొత్తం 27 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. పబ్లిక్ ఇష్యూలో క్యూఐబీలకు 50 శాతం, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం, రిటెయిల్ ఇన్వెస్టర్లకు 35 శాతం చొప్పున కోటా నిర్ణయించనున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్, జియో ప్లాట్‌ఫామ్స్, దాని అనుబంధ కంపెనీల్లోని శాశ్వత ఉద్యోగులకు షేర్ల కేటాయింపులో రిజర్వేషన్ ఉంటుంది. ఐపీఓ పరిమాణం, ధరల శ్రేణి వంటి వివరాలపై త్వరలో స్పష్టత రానుంది.